19వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శనివారం 17 మే 2025 పేజీలు : 8

## జగిత్యాలకు చేరుకున్న మంత్రి పొంగులేటి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 16 :** జగిత్యాల జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం రాత్రి జగిత్యాలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మాజీ మంత్రి జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు కొత్త బస్టాండ్ నుండి కలెక్టరేట్ వరకు బైక్ పై ర్యాలీగా వెళ్లి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి పథకంపై ఉమ్మడి జిల్లా కలెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్ కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ కు మాజీ మంత్రి జీవన్ రెడ్డి స్వాగతం పలికిన అనంతరం జగిత్యాలలో ఇసుక స్టాక్ ఏర్పాటు చేయాలని జీవన్ రెడ్డి వినతిపత్రం అందించారు.మీ రాజ్యం మీరు ఎలాండి ఇక మా పని అయిపోయిందంటూ పొంగులేటితో జీవన్ రెడ్డి వ్యాఖ్యనించారు. మంత్రి పొంగులేటి



మాజీ మంత్రి జీవన్ రెడ్డిని ఆ లింగనం చేసుకోబోగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి వెనుకడుగు వేయడం చర్చనీయాంశంగా మారింది.

### కలెక్టర్లు మానవీయకోణంలో

# భూసమస్యలు పరిష్కరించాలి

- క్షేత్రస్థాయిలో పర్యటన చేయండి
- ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 16 :** కలెక్టర్లు మానవీయకోణంలో భూసమస్యలు పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో పర్యటన చేయాలని, ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుంచి వచ్చిన భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.శుక్రవారం రాత్రి జగిత్యాల కలెక్టరేట్లో పైలెట్ మండలాల్లో భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల నిర్వహణ తీరు తెన్నులు.. భూ సమస్యల పరిష్కారం.. ఆయా జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై మంత్రి శ్రీనివాస్ రెడ్డి కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి ఆయా జిల్లాల్లో పైలెట్ మండలాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్లు మానవీయ కోణంలో భూ సమస్యలు పరిష్కరించాలని ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో భూ సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఉమ్మడిజిల్లా కలెక్టర్లు సమన్వయంతో కలిసి పనిచేస్తూ భూ సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు. ప్రజలు రైతులు ఇబ్బందులు పడకుండా ఎప్పటికప్పుడు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజల శ్రేయస్ కోసం నిరంతరం పాటుపడాలని సూచించారు. పెండింగ్లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో మంత్రి కలెక్టర్లకు సూచనలు సలహాలు అందజేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే రెవెన్యూ అధికారులపై కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్లకు సూచించారు. అధికారులు బాధ్యతాయుతంగా విధంగా పనిచేసేలా కలెక్టర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు. ప్రజలు రైతుల సంక్షేమం కోసమే అధికారులు పనిచేయాలని సూచించారు. అలాగే కరీంనగర్ ఉమ్మడి జిల్లాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా చేపట్టాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ లు అడ్లూరి లక్ష్మణకుమార్, ఆది శ్రీనివాస్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, అదనపు కలెక్టర్ బిఎస్. లత పాల్గొన్నారు.

### గాయత్రి బ్యాంకు డైరెక్టర్

## ఎన్నికకు షెడ్యూల్ విడుదల



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 16 :** ది గాయత్రి కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ల ఎన్నికకు షెడ్యూల్ ను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ శుక్రవారం విడుదల చేశారు. సహకార సంఘాల చట్టం 2002 ప్రకారం కేంద్ర ప్రభుత్వ కోఆపరేటివ్ ఎలక్షన్ అథారిటీ గాయత్రి బ్యాంకు బోర్డు ఆఫ్ డైరెక్టర్లను నియమించడానికి జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ను రిటర్నింగ్ అధికారిగా నియమించినట్లు గాయత్రి బ్యాంకు సీఈవో వనమాల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ది గాయత్రి కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ల ఎన్నికకు ఓటర్ జాబితా ప్రకటన మే 24న జరుగుతుందని, మే 26 నుండి 30 వరకు నామినేషన్ల స్వీకరణ. మే 31వ దాఖలైన నామినేషన్ల పరిశీలన, జూన్ 2వరకు నామినేషన్ల ఉపసంహరణ, జూన్ 2న బరిలో ఉన్న అభ్యర్థులు ప్రకటన, జూన్ 8న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్, జూన్ 10న ఓట్ల లెక్కింపు, జూన్ 13న ఎన్నికల ఫలితాలను విడుదల చేయనున్నట్లు తెలిపారు.

### రౌడీషీటర్లు పరివర్తన చెందకపోతే

## పీడీ యాక్ట్లను అమలు చేస్తాం

### సిఐ ఏ.నిరంజన్ రెడ్డి





**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 16 :** గతంలో వివిధ రకాల నేరాలకు పాల్పడి పోలీసు రికార్డుల్లో హిస్టరీ షీటర్లుగా కొనసాగుతున్న నేరచరితులు సత్ప్రవర్తనతో మెదలాలని కరీంనగర్ రూరల్ సిఐ ఏ నిరంజన్ రెడ్డి అన్నారు. పరివర్తన చెందకుండా అదే పాత పద్ధతులను అనుసరిస్తూ వివిధ రకాల నేరాల్లో భాగస్వాములు అయినట్లయితే పిడి యాక్ట్ లను కూ డా అమలు చేసి సంవత్సరాల తరబడి జైల్లోనే మగ్గే విధంగా చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, రూరల్ ఏసిపి శుభం ప్రకాష్ నగ్రాలా ఆదేశాల మేరకు కరీంనగర్ రూరల్ సర్కిల్

-2లో

## డ్రైవర్లు నిబంధనలను తప్పక పాటించాలి

చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 16 : స్కూల్ బస్సులు నడిపే డ్రైవర్లు నిబంధనలను తప్పక పాటించాలని జగిత్యాల జిల్లా రవాణా అధికారి బద్రు నాయక్ అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని రవాణా శాఖ ఆధ్వర్యంలో స్కూల్ బస్సులు కరస్పాండెంట్లకు, డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి బద్రు నాయక్ మాట్లాడుతూ 2025 ఫిట్నెస్ లో భాగంగా ప్రతి డ్రైవరు ఐదు సంవత్సరాలు హెవి లైసెన్స్ పూర్తి చేసి ఉండాలన్నారు. అదేవిధంగా పాఠశాలలోని విద్యార్థులను తీసుకువెళ్లేటప్పుడు తగు జాగ్రత్తల గురించి సవివరంగా వివరించారు.ఎంవిఐ ప్రమీల , ట్రస్మా జిల్లా అధ్యక్షులు బోయిన్పల్లి శ్రీధర్ రావు, కరస్పాండెంట్లు, రవీందర్ రెడ్డి గంగారెడ్డి, రవాణా శాఖ సిబ్బంది, స్కూల్ బస్ డ్రైవర్స్ పాల్గొన్నారు.






## ఐఎంఏ పట్టణ అధ్యక్షునికి సన్మానం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మే 16 :** మెట్పల్లి పట్టణ ఐఎంఏ అధ్యక్షుడు డా. గంగాసాగర్ జాతీయ వైద్య విధాన రాజ్యాంగ సవరణ, ఆమోద కమిటి సభ్యులుగా నియమితులయ్యారు. ఈసందర్భంగా శుక్రవారం డా.గంగాసాగర్ దంపతులను మెట్ పల్లి ఐఎంఏ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురు మాట్లాడుతూ డా. గంగాసాగర్ స్టేట్ కౌన్సిల్ సభ్యుని, స్టేట్ వైస్ ప్రెసిడెంట్, పట్టణ ఐఎంఏ అధ్యక్షునిగా సేవలందించారని, రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డా.పి.రవి, డా.రమేష్ రెడ్డి, డా. ఆనంద్ బాబు, డా. జుకబ్ కిరణ్, డా.రాజేశ్వర్, డా.సాయికృష్ణ, డా.సాగర్ పటేల్, మహిళ వైద్యులు పాల్గొన్నారు.

## మందుబాబుకు 5 రోజుల జైలుశిక్ష

**చురకలు విలేకరి, జగిత్యాల, మే 16 :** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల ట్రాఫిక్ మల్లేష్ పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం రాత్రి పోలీసులు డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన దేవాండ్ల శ్రీధర్ అనే వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డాడు. శుక్రవారం అతనిని కోర్టు హాజరుపర్చగా న్యాయమూర్తి కరుణాకర్ నిందితునికి 5 రోజుల జైలుశిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. అనంతరం ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడంతో నడిపే వారు ప్రమాదాలు ఎదుర్కోవడమే కాకుండా ఇతరులకు ప్రాణహాని జరిగే అవకాశం ఉందన్నారు.ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలకు తప్పక పాటించాలని సూచించారు.

## విద్యార్థులకు సన్మానం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మే 16 :** ఎంసెట్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను శుక్రవారం మెట్ పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు అభినందించారు. ఈ సందర్భంగా దేవరశెట్టి శ్రీష 2187, చాడ విగ్నేష్ 5700 ఎంసెట్ లో ర్యాంకులు సాధించగా వారిని శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఈత వనం దగ్ధం



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, మే 16 :** మెట్ పల్లి మండలంలోని రామలచ్చక్కపేట్ గ్రామ పరిధిలో గల భారీ ఈత వనం శుక్రవారం అగ్నికి దగ్ధమైంది. స్థానికులు గౌడస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఐదు ఎకరాల విస్తీర్ణంలో గల ఈత వనంలో దాదాపు మూడువేల ఈత చెట్లు కాలి బూడిద అయినట్లు గీతా కార్మికులు ఆవేదన వ్యక్తం చేసారు.రైతులు పొలాల్లో వరి కొయ్యలకు నిప్పంటించి ఉండడంవల్ల ఆ నిప్పు కాస్త గాలి ద్వారా వ్యాపించి ఈతవనానికి చేరినట్టు గీతాకార్మికులు భావిస్తున్నట్లు తెలిపారు.ఏదేమైనా చేతికి వచ్చిన ఈత చెట్లు అగ్నికి దగ్దంవడంతో నష్టం వట్టిలిందాని ప్రభుత్వం తమను గుర్తించి న్యాయం చేకూర్చాలని గీత కార్మికులు కోరుతున్నారు.

### రౌడీషీటర్లు పరివర్తన చెందకపోతే

# పీడీ యాక్ట్‌లను అమలు చేస్తాం

**మొదటి పేజీ తరువాయి...**
.పరిధిలోని రౌడీ షీటర్లకు శుక్రవారం నాడు సిఐ ఏ నిరంజన్ రెడ్డి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్షణికావేశాలకు లోనై అనాలోచిత విధానంతో గతంలో వివిధ రకాల నేరాలకు పాల్పడిన హిస్టరీ షీటర్లు సత్ప్రవర్తనతో మెదిలినట్లయితే వారి పేర్లను పోలీసు రికార్డుల నుండి తొలగిస్తామన్నారు. రౌడీషీటర్లు ఇప్పటికైనా పద్ధతులు మార్చుకుని తమపై ఆధారపడిన కుటుంబాలను పోషించేందుకు జీవనోపాధి కోసం మార్గాలను అన్వేషించాలని తెలిపారు. నేరస్తులు సత్ప్రవర్తన చెందకపోయినట్లయితే వారితో స్నేహం చేసేందుకు ఎవరు కూడా ముందుకు రాకపోవడమే కాకుండా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు వారిని అసహ్యించుకుంటూ బహిష్కృతులను చేస్తారని పేర్కొన్నారు. గతంలో నేరాలకు పాల్పడి గత ఐదు సంవత్సరాల నుండి ఏలాంటి నేరాల్లో భాగస్వాములు కాకుండా ఉండటమే కాకుండా అనారోగ్యం, సత్ప్రవర్తనతో ఉన్న వారి పేర్లను పోలీసు రికార్డుల నుండి తొలగించేందుకు పరిశీలిస్తున్నామని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నేరచరితులు మారాలని సూచించారు. పాత నేరస్తులు మారక పోయినట్లయితే వారి ప్రభావం వారి పిల్లలపై పడుతుందనే విషయాన్ని గుర్తించాలని చెప్పారు. హిస్టరీ సీటర్లు మారకపోయినట్లేయితే తమ పిల్లలతో స్నేహం చేసేందుకు తోటి పిల్లలు ముందుకు రాకపోవడమే కాకుండా వివాహాది శుభకార్యాలకు కూడా ఆటంకాలు ఏర్పడే ప్రమాదం ఉందని తెలిపారు. రౌడీ షీటర్ల పై నిరంతరం నిఘా కొనసాగుతోందని చెప్పారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం రేయింబవళ్ళు శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సేవలందించేందుకు పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని, ప్రజలు ఇదేవిధంగా తమ వంతు సహకారాన్ని కొనసాగిస్తూ పోలీసుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లక్ష్మారెడ్డి తో పాటుగా 25 మంది హిస్టరీ షీటర్లు పాల్గొన్నారు

# మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా పుష్కరాలు





**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (కాళేశ్వరం పుష్కర ఘాట్) మే 16.** శ్రీధర్ బాబు నేతృత్వంలో సరస్వతీ పుష్కరాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అలాగే పట్టుదలకు మారుపేరు మా శ్రీధర్ బాబు అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం రాత్రి ఆయన సతి సమేతంగా పుష్కర స్నానం ఆచరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరస్వతి పుష్కరాలు అద్భుతం అనిర్వచనీయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శుక్రవారం కాళేశ్వరంలో కుటుంబ సమేతంగా సరస్వతి తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సరస్వతి పుష్కర స్నానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుష్కరాలు నిర్వహణ అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.కాళేశ్వరంలో సరస్వతీ పుష్కర ఏర్పాట్లు అద్భుతంగా, అనిర్వచనీయంగా ఉన్నాయన్నారు. పుష్కర స్నానంతో సకల సౌకర్యాలు, సౌభాగ్యాలు కలుగుతాయని ఏవైనా పొరపాట్లు, తప్పులు జరిగి ఉంటే పుష్కర స్నానంతో అవి పరిసమాప్తం అవుతాయని అన్నారు. కుటుంబంతో కలిసి సరస్వతి పుష్కర స్నానం ఆచరించడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని డిప్యూటీ సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు.12 రోజుల పాటు జరగనున్న పుష్కరాలకు ఏర్పాట్లు అద్భుతంగా చేశారని, వేలాదిగా భక్తులు తరలి వస్తున్నారని రానున్న 10 రోజులు చాలా కీలకమని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో ఎక్కడా చిన్న లోపం రాకుండా భక్తులందరికీ సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారని అన్నారు. లక్షలాది మంది భక్తులు వచ్చినా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు ఉన్నాయని తెలిపారు. భక్తులు సౌకర్యాలు కల్పనకు ఏర్పాటు చేసిన టెంట్ సిటీ అద్భుతంగా ఉందని అభినందించారు. భద్రత, పారిశుద్ధ్యం, స్నానాల ఘాట్ల వద్ద ఏర్పాట్లను అధికారులు నిబద్ధత, నిష్టతో ఏర్పాటు చేశారని వివరించారు. పుష్కర స్నానాలకు ప్రతిరోజు ఒక పీఠాధిపతి వచ్చి స్నానం ఆచరించి ముక్తేశ్వర దర్శనం చేసుకుని పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఇదొక గొప్ప సందర్భమని అన్నారు. డిప్యూటీ సీఎం వెంట మంత్రి శ్రీధర్ బాబు, రామగుండం, భూపాలపల్లి మక్కన్ సింగ్, గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.









# మహదేవుని ఆలయ పున:ప్రతిష్ట మహోత్సవం

**-భక్తులకు కొంగు బంగారంగా అతిపురాతన మహదేవుని ఆలయం ప్రసిద్ధి**
**-నేటి మొదలు మూడు రోజుల పాటు ప్రతిష్టాపన ఉత్సవాలు**
**-శనివారం ఉత్సవాలు ప్రారంభించనున్న హంపి పీఠాధిపతి**
**-ఆదివారం లోకకల్యాణం కోసం చండి యాగం**
**-సోమవారం శివపార్వతుల కళ్యాణం**
**-ఆలయకమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ**





**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం మే (16) :** కోలిచిన వారికి కోంగు భంగారంగా వందల సంవత్సరాల క్రితం నిర్మాణం చేసిన హరహర మహదేవుని భోల శంకరుడి అలయం భక్తులకు దర్శనమించి కోలిచిన వారి కోరికలను తిరుస్తు అలయం మరింత అభివృద్ధి చెందుతోంది.దాతల సహకారంతో 24 గుంటల భుమి, అలయం మండపం,ఎకశిల ద్వస్థంబం ,వంటశాలలతో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది.జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేముల కుర్తి గ్రామంలోని పాలరేవు గోదావరి నది తిరంలోని వేములకుర్తి అలయ కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారాన్ని తిసుకోని అలయ గర్భగుడి ముందు నుతన మండపం,అలయంలో అన్నపూర్ణ దేవి మాత నుతన విగ్రహం ,ఎకశిల ద్వజస్థంబ పున ప్రతిష్ట చేస్తున్నరు. అలయ ప్రాంగణంలో వంట శాల ఎర్పాటు,అలయంలో గణపతి, అన్నపూర్ణదేవి,నాంగేంద్రుడు,సుర్యభగవ నుడు,నంది, శివలింగం తో పాటు గరుడ విగ్రహాలను పున:ప్రతిష్ఠపనలు చేయ్యన్నారు.శనివారం హంఫి పీఠాధిపతి శ్రీ విద్యారణ్య భారతి స్వామి ఉత్సవాలను ప్రారంభించనున్నారు, తదనతరం అదివారం, సోమవారం ముడు రోజుల పాటు చౌట్ పల్లి యజ్ఞ అర్చకులు కప్పగంతుల గంగప్రసాద్ దిక్షిత్, అలయ అర్చకులు మంత్రరాజం శ్రీనివాసచార్యులు,మంత్ర రాజం జానకి రామకృష్ణ చార్యులు, మంత్రరాజం అరవింద్ కృష్ణ చార్యులుల అధ్వర్యంలో ఉత్సవాలు జరగన్నున్నాయి.ముడు రోజులపాటు అలయ కమిటీ అధ్వర్యంలో 17కుల సంఘల సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్ని ఉత్సవాలు ఘనంగా నిర్వహణ కోసం అన్ని ఎర్పాటు చేశారు.అలయం నిర్మాణం కోసం సహకారాన్ని అందించిన దాతల కు,గ్రామ అభివృద్ధి కమిటీ కి,పలువురు ప్రజాప్రతినిధులకు ఆహ్వాన ప్రతికలు అందచేసి ఉత్సవాలకు ఆహ్వానించారు.

**కార్యక్రమ వివరాలు ఇలా ఉన్నాయి...**

17/05/2025 శనివారం ఉదయం అలయ సంపోక్షణ అలయం లో కోలువు దిర్చె గణపతి, అన్నపూర్ణదేవి,నాంగేంద్రుడు,సుర్యభగవ నుడు,నంది, శివలింగం తో పాటు గరుడప్రతిష్ఠపన చేసె విగ్రహలు గ్రామంలో ఉరేగింపు చేసి అలయ ప్రవేశ అనంతరం స్వస్తి పుణ్య వచన పుజలు గణపతి హోమం ప్రారంభం

18/05/2025 అదివారం స్వస్తి పుణ్యా వచనము,రక్షాబంధనము, అంకురారోపణము,చండి యాగం, దేవతస్థాపిత పూజలు, కలిశారోహణ, స్వామి వారి విగ్రహలకు పంచామృత అభిషేకాలు,అనతరం జలాధివాసము, ధాన్యాదివాసము, పుష్ప ఫలాదివాసా కార్యక్రమాలు జరగనున్నయి.

19/05/2025 సోమవారం స్థాపితదేవత ఆరాధనలు,స్వామి వారి ముర్తులకు ప్రాణ ప్రతిష్ట మహోత్స వము, మూల మంత్ర మహోత్సవము, మంత్రస్థాపనము, విగ్రహ స్థాపనము, దృష్టిబలి,యజ్ఞ పూర్ణాహుతి, శివ పార్వతుల కళ్యణం,భక్తులకు తీర్థ ప్రసాధ వినియోగము,కమిటీ అధ్వర్యం లో భక్తులకు అన్నప్రసాధ వితరణ కార్యక్రమం.పండిత ఆశీర్వచనం కార్యక్రమాలు జరగనున్నయి.

**వందల సవత్సరాలనాటి మహదేవుని ఆలయం**

**కప్పగంతుల గంగాప్రసాద్ దిక్షిత్ యజ్ఞ అర్చకులు**



వందల సవత్సరాలనాటి మహదేవుని అలయం పుర్వికులు నిర్మాణం చేసినట్లు అంచన,స్వామి వారి అలయం పుర్తి గా రాతికట్టడం తో నిర్మితం అయి ఉంది చెంతనే గోదవరి భక్తులకు ఆహ్లాదం కలుగుతుంది. పుణ్య స్థానాలు ఆచరించి భక్తులు ఆలయాన్ని దర్శించి స్వామి వారిని పుజించాలి.

**దాతల సహకారంతో ఆలయ పున ప్రతిష్ట**

**బర్మ మల్లయ్య అలయకమిటీ చైర్మన్**



గోదావరి నది తిర ప్రాతం లో పూర్వికులు నిర్మాణం చేసిన హరహర మహదేవుని అలయం దాతల సహకారంతో పున ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుంది. మూడు రోజుల పాటు ఉత్సవాలు చేస్తున్నాం. భక్తులు వివిధ గ్రామాల ప్రజలు ఉత్సవాలకు హాజరు అయ్యి స్వామి వారి దర్శనం చేసుకోవాలి.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

**-గ్రామంలో గ్రామస్తులకు అవగాహన, కరపత్రాలు పంపిణీ**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (16) :** జగిత్యాల జిల్లా ఇబ్రహిం పట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో శుక్రవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ ను జిల్లాపరిషత్ ,ప్రాథమిక పాఠశాల (ఎస్సి కాలని) ,ప్రాథమిక పాఠశాల (బండమిదిబడి) ఉపాధ్యాయులు గ్రామ పంచాయతీ కార్యలయం, గ్రామ పంచాయతీ కళవేదిక ప్రాంగణంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఉన్నత పాఠశాలలో వరుసగా 13 సం11ల నుండి ఎస్ ఎస్ సి పరిక్ష లలో తమ పాఠశాల చదివిన విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాదిస్తూ మండలంలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. ప్రాథమిక పాఠశాలలో 7 గురికి గురుకుల ఎంట్రన్సో నీటు సాదిం చడం జరిగిందని,ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యా లభిస్తుంది మరియు భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలో చదివిన పిల్లలకు ఉన్నత విద్యతో అజర్వేషన్ కల్పించే అవకాశాలున్నా యని,పాఠశాలలో ఐయఫ్ పి, కంప్యూటర్ ద్వారా డిజిటల్ క్లాసులు సాయంత్రం స్పెషల్ క్లాసులు, ఉచిత యూనిఫామ్, పుస్తకాలం, నీటి బుక్ మద్యాహ్న భజనం, కరాటే క్లాసులు, గేమ్స్, మినరల్ వాటర్ సౌకర్యంతో బట్ట లేని నామైన విద్య అందించబడతాయని ప్రధానోపాధ్యాయులు కోందడ పాణి వివరించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం శంకర్, గంగమణీ,పంచాయతీ కార్యదర్శి గుడురు శ్రీకాంత్, నాయకులు దేశెట్టి రాజరెడ్డి,బుర్రి ముత్యం,తరి రామనుజం, మాలేపు శంకర్,రాధరపు దేవదాస్, అంకతి రాజన్న,ఎస్కిల శ్రీనివాస్,కోత్తురు నర్సయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కొనుగోళ్ళలో

# జాప్యం లేదు సజావుగా సాగుతున్నాయి

**-ఇబ్రహింపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (16) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని అన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్లు సజావుగానే సాగుతున్నాయని ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు అన్నారు. శుక్రవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కంటే కొనుగోలు వేగంగా జరుగుతున్నాయని,మధ్యలో వాతావరణం అనుకూలించక వర్షాలు పడి కాస్త నెమ్మదించినప్పటికీ ప్రస్తుతం వేగంగా కోనుగోల్లు జరుగుతున్నయన్నారు.సుమారు 90 శాతం మేర కొనుగోలు పూర్తయినాయని మరొక పది శాతం కొనుగోలు జరగాల్సి ఉందని అవీ కూడా వెంటవెంటనే జరిగి ఐదు రోజుల లోపల పూర్తి అయ్యేల చుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలా వెంకట్రెడ్డి, సహకారసంఘం చైర్మన్ లు అంకతి రాజన్న, బాసా శ్రావణ్, నాయకులు పోనకంటి వెంకట్, నాంపల్లి వెంకటాద్రి, ప్రశాంత్,గూడ రాజు గిద్దె వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు గంగసాగర్‌కి సన్మానం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (16) :** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కేంద్ర రాజ్యాంగ సవరణలు రాష్ట్ర స్థానిక శాఖల ధ్రువీకరణ కమిటీ సభ్యులు గా ఎన్నికైన పిల్లల వైద్యనిపుణులు జంగిటీ గంగసాగర్ ను శు క్రవారం ఇబ్రహింపట్నం మండలం డబ్బ కాంగ్రెస్ పార్టీనాయకులు,ఎల్ఐసి అండ్ హెల్త్ అడ్వైజర్ దేశెట్టి జీవన్ , రాడే శ్రీనివాస్, కోటి శ్రీనివాస్ లు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# బోదకాలు గ్రస్తుల రక్త నమునాల సేకరణ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (16) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇబ్రహీంపట్నం ఆధ్వర్యంలో బోదకాలు నిర్ధారణత రక్తనాళాలను శు క్రవారం గ్రామంలోని పలుకు ఇల్లకీవెళ్లి రక్త నమూనాలను సేకరించారు. గ్రామంలో 80 మంది రక్తనమునాలు తీసుకొని ల్యాబ్ కుపంపినట్లు అదికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి హైచ్ ఓ విజయభాస్కర్, ఎంఎల్ హెచ్ పి రమ్య,హెచ్ ఈ కృపాకర్, ఏఎన్ఎం సుజాత, మౌనిక, ఎల్ టి రెహమతుల్లా, ఆశా కార్యకర్తలు లావణ్య లావణ్య లక్ష్మి భాగ్యలక్ష్మి మేఘన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్నేహం ముసుగులో మాజీ సైనికోద్యోగికి ద్రోహం

**-దోస్తానాతో నయవంచన**
**-నమ్మితే నట్టేట ముంచే ప్రయత్నం**
**-మాజీ సైనికోద్యోగికి చేదు అనుభవం**




**చురకలు ప్రతినిధి,కోరుట్ల, మే,16** : స్నేహం ముసుగులో చిననాటి స్నేహితుడు తనకు ద్రోహం తలపెట్టాడని వాపోతున్నాడు జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన మాజీ సైనికోద్యోగి వేదవ్యాస్. మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న తోపారపు జగదీశ్వర్ తనను బోల్తా కొట్టించాడని ఆవేదన వ్యక్తం చేశాడు. 20 ఏళ్లుగా దేశసేవలో తరించి జన్మభూమికి వచ్చిన తనను ముప్పు తిప్పలు పెడుతున్నట్లు బోరుమన్నాడు.20 ఏళ్ల తన కష్టార్జితం రిటైర్మెంట్ బెనిఫిట్స్‌లో 5 లక్షల రూపాయలు తనకు పరిచయమున్న వ్యక్తి ఒడ్నాల రామారావుకు ఇప్పించిన తోపారపు జగదీశ్వర్ తనను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని వాపోయాడు. ఈ సార్ మంచోడు, రియల్ ఎస్టేట్ వ్యాపారం పెద్ద ఎత్తున చేస్తాడంటూ తనను నమ్మించాడని... కోట్లల్లో వెంచర్లు ఉంటాయని కథలెన్నో చెప్పి తనకు ద్రోహం తలపెట్టాడని కన్నీటిపర్యంతమయ్యాడు.వ్యాపార నిమిత్తం అతడికి 5 లక్షల రూపాయలు అత్యవసరమని ప్రాధేయపడటంతో అప్పటికీ తనకు మనసొప్పక తిరస్కరించానని చెప్పుకొచ్చాడు. ఆ క్రమంలో నేను భరోసా, డోంట్ వర్రీ అంటూ రకరకాల కహానీలు చెబుతూ తోపారపు జగదీశ్వర్... ప్రభుత్వ ఉద్యోగిగా తాను జామీనుగా ఉంటానని కల్లిబొల్లి కబుర్లు చెప్పాడని వాపోయాడు . వారం రోజుల పాటు తాను ఎక్కడికి వెళితే అక్కడకు వస్తూ 5లక్షల రూపాయలు ఇచ్చేదాకా వెంట పడ్డాడని... సంవత్సరం లోపే డబ్బులు తిరిగి ఇప్పిస్తానంటూ కాకామ్మ కథలెన్నో చెప్పినట్లు ఆవేదన వ్యక్తం చేశాడు. సంవత్సరం గడువు తర్వాత ఇద్దరూ కలిసి వక్రబుద్ధి చూపించడం మొదలుపెట్టారని, డబ్బులు లేవని, ఉన్నప్పుడు ఇస్తామని వాయిదాల పర్వానికి తెరలేపారని వాపోయాడు.చివరికి విసిగివేసారి తాను మనోవేదనకు గురయినట్లు తెలిపాడు.అప్పటివరకు కుటుంబసభ్యులకు ఈ విషయం చెప్పలేదని... స్నేహితుడు జామీనుగా ఉన్నాడని గుడ్డిగా నమ్మానని... అదే అవకాశం తీసుకుని నాకు ద్రోహం చేయాలని చూస్తున్నారని వాపోయాడు. అయితే డబ్బులు ఇక తిరిగిరావేమోనని డిప్రెషన్ కు లోనయినట్లు పేర్కొన్నాడు. ఈ విషయం కాస్తా తన కుటుంబ సభ్యులకు తెలియడంతో అక్టోబర్ 2024లో ఆ ఇద్దరినీ పిలిపించి మాట్లాడినట్లు తెలిపాడు.డబ్బులు తీసుకున్న ఒడ్నాల రామారావు బతిమిలాడి, కొంచెం గడువు ఇస్తే డబ్బులు తిరిగి ఇస్తానని మాట ఇచ్చినట్లు పేర్కొన్నాడు. అయితే మొదటి వాయిదా తర్వాత కూడా పదేపదే వాయిదాలు పెడుతూ 2 లక్షల రూపాయలు మాత్రమే చెల్లించారని తెలిపాడు.ఇక 3 లక్షల రూపాయలకు మళ్లీ వాయిదాల పర్వం కొనసాగిస్తున్నారని వాపోయాడు. ఒడ్నాల రామారావుకు ఫోన్ చేసినప్పుడల్లా ఏదో ఒక కహానీ వినిపించే వాడని... ఇక అలా కుదరదని చెప్పడంతో... ఈ ఏడాది మార్చ్ 10వ తేదీ చివరి అవకాశం ఇవ్వాలంటూ బతిమిలాడి నట్లు తెలిపాడు. సరే ఇదే చివరిది కావాలని, మళ్లీ వాయిదా కోరవద్దని ఒడ్నాల రామారావుకు చెప్పినట్లు పేర్కొన్నాడు.అయినా కూడా ఆ వాయిదా ప్రకారం డబ్బులు ఇవ్వలేదని వాపోయాడు.ఇలా కుదరదని జామీను గా ఉన్న తోపారపు జగదీశ్వర్‌ను నిలదీయడంతో... చిననాటి స్నేహితు డిని కాబట్టి తనకు ఒక చివరి అవకా శం ఇవ్వాలని కోరినట్లు చెప్పాడు.దాని ప్రకారం మే 10 తేదీ నాడు ఎట్టిపరిస్థితుల్లో తాను డబ్బులు చెల్లించే విధంగా బాండ్ పేపర్ రాసిచ్చినట్లు తెలిపాడు.ఈ వాయిదా కూడా పూర్తయి నప్పటికీ వారిలో చలనం కనపడటం లేదని వాపోయాడు. దీన్నిబట్టి తాను గుడ్డిగా మోసపోయానని గ్రహించి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మౌనదీక్ష చేపట్టినట్లు పేర్కొన్నాడు. తోపారపు జగదీశ్వర్,ఒడ్నాల రామారావు తీరుకు తాను తీవ్ర మనోవేదనకు గురికావడంతో ఆరోగ్య పరిస్థితి దెబ్బతిందని వాపోయాడు. మెరుగైన వైద్యం కోసం డబ్బులు అవసరముందని ఎంత నచ్చజెప్పినా వినిపించుకోవడం లేదని...ఈ క్రమంలో తప్పనిపరిస్థితుల్లో తోపారపు జగదీశ్వర్ పనిచేసే మున్సిపల్ కార్యాలయం ఎదుట మౌన దీక్ష చేయాల్సిన దుస్థితి వచ్చిందని కన్నీటిపర్యంతమయ్యాడు. మాజీ సైనికోద్యోగిగా తనకు ఇదేమి కర్మ అంటూ బోరుమన్నాడు.జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించాడు. ఇలాంటి వారి బారినపడి ఎవరూ మోసపోవద్దని, నాలాగా వీరిని గుడ్డిగా నమ్మొద్దని సూచించాడు.జామీన్‌గా ఉన్న తన స్నేహితుడు,మున్సిపల్ ఉద్యోగి తోపారపు జగదీశ్వర్ పై మొదట జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపాడు.అనంతరం ఉన్నతాధికారులకు కంప్లైట్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నాడు. అంతేగాకుండా వారు ఇచ్చిన చెక్కులు, బాండ్ పేపర్, తదితర వాటితో చట్ట పరిధిలో న్యాయపోరాటం చేస్తానని పేర్కొన్నాడు. మాజీ సైనికోద్యోగిగా నన్ను ఇంతలా ఇబ్బందులకు గురిచేస్తున్న వీరిద్దరి వ్యవహారాన్ని గౌరవ న్యాయస్థానాలు సుమోటాగా స్వీకరించి కేసు నమోదు చేయాలని వేడుకుంటున్నాడు.



## విద్యార్థులకు మెరుగైన బోధన

# అందించేందుకు పటిష్ట కార్యాచరణ

**-పిల్లల జీవితాలను బాగు చేసే సువర్ణ అవకాశం లభించింది**
**-జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 16** : ప్రభుత్వ పాఠశాలల్లో చదివేందుకు వచ్చే విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. శుక్రవారం జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ హైస్కూల్ జడ్పీహెచ్ఎస్ బాలురు, జడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాలల్లో ఉపాధ్యాయులకు నిర్వహించిన వేసవి శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ విద్యా శాఖలో ఒకే రోజు మార్పు సాధ్యం కాదని, నిర్విరామంగా ప్రయత్నం జరుగుతూ ఉండాలన్నారు. టీచర్ వృత్తి లో మనం కొనసాగడానికి ఒకే కారణం ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లలు మాత్రమేనని, నిరుపేద రైతులు, కూలీలు, బడుగు బలహీన వర్గాల కుటుంబాల నుంచి వచ్చిన పిల్లల జీవితాలను బాగు చేసే అవకాశం మనకు లభించిందన్నారు. భారత దేశంలో యువతకు మంచి విద్య నైపుణ్యం అందించగలిగితే సూపర్ పవర్ గా ఎదుగుతామన్నారు. చదువుకునేందుకు సామర్థ్యం లేని పిల్లలు మన దగ్గర ఎవరూ లేరని, సమాజంలో మంచి పునాది ఉండాలంటే ఉపాధ్యాయులు కీలకమన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయులకు మే 13 నుంచి మే 31 వరకు కంటెంట్ ఎన్‌రిచ్మెంట్, డిజిటల్ ఎడ్యుకేషన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లైఫ్ స్కిల్స్ లెర్నింగ్ అవుట్ కమ్స్ వంటి అంశాల పై గణిత , సోషల్ మండల రిసోర్స్ పర్సన్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు, ఐఆర్పీ లకు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.ఉపాధ్యాయులంతా చిత్తశుద్ధితో కృషి చేస్తే విద్యార్థుల జీవితాల్లో మంచి మార్పు వస్తుందని, వేసవి శిక్షణలో నేర్చుకున్న అంశాలను బోధనలో ఉపాధ్యాయులు అమలు చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహదేవుని ఆలయంకు విద్యుత్ కనెక్షన్ వచ్చేలా చూడాలి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (16)** : జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలోని అతిపురతన మహదేవుని అలయం కు విధ్యుత్ కనెక్షన్ ఇవ్వాలిని శుక్రవారం ఇబ్రహింపట్నం మండల కేంద్రం లో డిఇ గంగారాం, ఎడిఈ మనోహర్, ఎఇ సతిష్ లను దేవలకమిటీ సభ్యులు కోరారు. ఐదు వందల సవత్సరాలనాటి అలయం కు ఇప్పటి కీ విధ్యుత్ లేక తిప్ర ఇబ్బంది అవుతోందని,ఉత్సవాలు జరిగితే గ్రామ పంచాయతీ ట్యాంక్ ధ్వార నిటీసరఫర చేసుకుంటున్నమనీ,భక్తులకు చెతిపంపు తో కాల్లు కదుకోవలసి వస్తుదని,సీంగిల్ ఫెస్ ఇస్తె అలయంకు అవసరాలు తిరుయని కోరారు. ఈకార్యక్రమంలో రాధరపు దేవదాస్, బిజెపి సినియర్ నాయకులు అరె రమేష్ అలయకమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సురభి గోశాల ఆధ్వర్యంలో గో ఆధారిత రైతు శిక్షణ శిబిరం

**చురకలు విలేఖరి,జగిత్యాల, మే, 16** : జగిత్యాల మండలం తాటి పెల్లి సురభి గోశాల ఆధ్వర్యంలో రైతులకు గో ఆధారిత ప్రకృతి వ్యవసాయంపై ఒకరోజు శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు గోశాల అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ తురగ రాజిరెడ్డి, బండారి కమలాకర్ రావులు తెలిపారు.ఈనెల 18 ఆదివారం ఉదయం 8.00 నుండి సాయంత్రం వరకు సురభి గోశాల ఆవరణ లో ఈ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేశ సౌభాగ్యం, సామాన్య ప్రజల ఆరోగ్యం, ఆర్థిక వికాసం, పర్యావరణ పరిరక్షణ కోసం గో ఆధారిత ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ఈ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రసాయన ఎరువులు వాడకుండా సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడం కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అనంతపూర్ కు చెందిన దక్షిణ భారత ప్రకృతి వ్యవసాయ శిక్షణ నిపుణులు నాగరాజు , ప్రకృతి వ్యవసాయ రైతు, శిక్షకులు రవీంద్ర నాయక్, మురళీధర గోశాల నిర్వాహకులు చెన్నమనేని పద్మ, గ్రామ వికాస ప్రాంత సంయోజకులు జిన్నా సత్యనారాయణ రెడ్డి తదితరులు హాజరయ్యే ఈ శిక్షణ కార్యక్రమానికి ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి గల రైతులు సతీ సమేతంగా హాజరై శిక్షణ పొంది సమాజానికి రసాయనాలు లేని సహజ సిద్ధమైన ఆహార ఉత్పత్తులను అందించాలని కోరుతున్నట్లు తెలిపారు.వివరాలకు 9440950647 నెంబర్ కు సంప్రదించాలని కోరారు.

## బదిలీపై వెళ్తున్న తహసీల్దార్‌కు సన్మానం



**చురకలు విలేకరి, బీర్ పూర్, మే 16** : బీర్ పూర్ తహసీల్దార్ విధులు నిర్వర్తిస్తున్న తహసీల్దార్ ముంతాజోద్దీన్ బదిలీపై అయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం తహసీల్దార్ ముంతాజోద్దీన్ ను కార్యాలయ అధికారులు, సిబ్బంది శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఎస్ఐ రాహుల్, శ్రీనివాస్, శ్రీకాంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

**చురకలు విలేకరి, జగిత్యాల, మే 16** : స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షునిగా జూపల్లి కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులుగా లోకిని రాజశేఖర్, కోశాధికారిగా తునికి స్వాతి, సుంకె దేవాదాసు, జనరల్ సెక్రటరీగా సురేష్, జాయింట్ సెక్రటరీగా జగన్నాథరావు, సలహదారులుగా గంగారాం, శేఖర్, రమేష్, సోషల్మీడియా సలహదారులుగా మధు, ఉపేంద్రలు ఎన్నికయ్యారు.

# వైశాఖ మాసంలో వచ్చిన సంకష్టహర చతుర్థి

**-విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరుడు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 16 :** వైశాఖ మాసం శుక్లపక్షం లో శుక్రవారం రోజున వచ్చిన సంకష్ట చతుర్థి ఎంతో ప్రసిద్ధిగాంచినది. సరస్వతి నదిలో వచ్చే పుష్కరాల సందర్భంగా సంకష్టహర చతుర్థి దీక్ష తీసుకునేవారు ఈ రోజున చతుర్థి ఉపవాస దీక్ష స్వీకరిస్తారు. మానవులు దైనందిన జీవితంలో ఎదుర్కొంటున్న కష్టాలను తొలగించడానికి విఘ్నేశ్వరుని అనుగ్రహం ఎంతో ప్రధానమైనది. మానవులకు ఏవైనా ఇబ్బందులు, కష్టాలు, సమస్యలు ఉంటే ఈ సంకష్టహర చతుర్థి రోజున ఉపవాసం ఉంటే ఆ సమస్యలన్నీ తొలిగిపోవడానికి ఇది శుభదినం. ఈ వ్రతాన్ని కృష్ణపక్షంలో ఉండే చవితి రోజున మొదలు పెట్టాలి. సంధ్యా సమయానికి చవితి తిథి ఉంటుంది. ప్రతి నెలలో పౌర్ణమి తర్వాత వచ్చే చవితి తిథి



సంకష్టహర చతుర్థి. ఈ రోజున వినాయకునికి ఇష్టమైన ఉండ్రాళ్ళు నైవేద్యంగా పెట్టి గరికతో సంకష్టహర వినాయకా అని స్మరిస్తూ పూజించాలి. ఈ విధంగా 21 నెలల పాటు ఈ వ్రతాన్ని చేస్తే సంకటాలన్నీ కూడా తొలగిపోతాయని శాస్త్రం చెబుతోంది. సంకష్ట హర చతుర్థి పర్వదినమున పురస్కరించుకొని శుక్రవారం భక్తిశ్రద్ధలతో భక్తులు పూజలు నిర్వహించారు. సంకటాలు తొలగించే సంకటహర చతుర్థి దీక్షతో భక్తులు పునీతులు అవుతున్నారు. సంకటహర చతుర్థి దీక్ష చేపట్టిన భక్తులతో శ్రీ విఘ్నేశ్వర స్వామిని భక్తులు దర్శించుకుని పునీతులయ్యారు. ప్రతి నెలలో ఒకసారి వచ్చే సంకటహర చతుర్థి పర్వదినం రోజున మంథని పట్టణంలోని శ్రీ మహాగణపతి దేవాలయం శు క్రవారం భక్తులతో కిటకిటలాడింది. శుక్రవారం రాత్రి 10.06 గంటలకు చంద్రోదయం అనంతరం చతుర్థి దీక్ష చేపట్టిన భక్తులు భోజనం చేస్తారు. ప్రాచీన కాలంగా ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ మహా గణపతి మంథని పట్టణంలోని తమ్మిచెరువు కట్ట లో కొలువుతీరి ఉన్నారు. ఈ శ్రీ మహాగణపతి దేవాలయం అనాదిగా ఎంతో విశిష్టత సంతరించుకుంది. వైశాఖ మాసం వచ్చిన సంకట చతుర్థి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు వచ్చి మహా గణపతిని దర్శించుకున్నారు. సంకటహర చతుర్థి పర్వదినం రోజున శ్రీ విఘ్నేశ్వర స్వామి కి 121 మోదకుడు సమర్పించడం అలాగే దూర్వాలు సమర్పించడం ఎంతో శ్రేయస్కరం అని భక్తుల విశ్వాసం. ప్రతినిత్యం ముఖ్యంగా ప్రతి మంగళవారం ఎందరో భక్తులు ఆలయంలో మహా గణపతిని దర్శించుకొని వెళుతుంటారు. ప్రతి మంగళవారం భక్తులు విగ్నేశ్వరుని పూజిస్తుంటారు. ముఖ్యంగా సంకటహర చతుర్థి రోజున మంథని పట్టణ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి సైతం అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. సంకటహర చతుర్థి దీక్ష పట్టిన భక్తులు రాత్రి చంద్రోదయం అనంతరం మాత్రమే ఉపవాస దీక్షను విరమిస్తారు. ఈ సందర్భంగా ఆలయాన్ని అనేక రకాల పూలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారిని ఆలయ పూజారి పల్లి రాము భక్తులతో పూజలు చేయించారు.

# డెంగ్యూ వ్యాధి నివారణ చర్యలు చేపట్టాలి

**-డి ఎం అండ్ హెచ్ ఓ రజిత**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 16 :** జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు వీర్నపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత మాట్లాడుతూ డెంగు నివరించడానికి నీటి నిలువల ను పరిశీలించాలని, శుభ్రపరచండి తొలగించండి అనే నినాదంతో ప్రజల ను చైతన్యపరచాలని,నిలువ ఉండే వాటిని,ప్రాంతాన్ని శుభ్రపరిచి నిలువ నీటినీ తొలగించాలని ప్రజలనుచైతన్య పరుస్తూ అవగాహన కల్పించాలని డి ఎం అండ్ హెచ్ ఓ వైద్యాధికారుల ను,ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. డెంగ్యూ వ్యాధి ఏడిస్ అనే దోమ కుట్టడం వల్ల వస్తుందనీ,ఇది పగటి



పూటనే ఆ దోమకుట్టడం తో వ్యాధి బారిన పడతారని, దీనికి ప్రత్యేకమైన చికిత్స లేదని,నివారణ ఒక్కటే మార్గం అని తెలిపారు.ఈ డెంగ్యూ వ్యాధి నిర్ధారణ ఎలిసా పరీక్ష ద్వారానే నిర్ధా రించవచ్చుననీ,డెంగ్యూ వ్యాధి బారిన పడ్డ వారికితీవ్రమైన తలనొప్పి, తీవ్ర మైన జ్వరం,శరీరంపై దద్దుర్లు ,కండ రాల నొప్పులు, కీళ్ల నొప్పులు, ఆకలి మందగించడం లాంటి లక్షణాలు ఉంటాయని తెలిపారు.వ్యాధి తీవ్రతకు ప్రాణాలకు ముప్పు కూడా వాటిల్లే ప్రమాదం వుంటుందని,దోమలు వృద్ధి చెందకుండా,అవి కుట్టకుండా చూసు కోవాలనీ సూచించారు.డెంగ్యూ లక్షణా లు ఉన్నట్లయితే ప్రజలు దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, జిల్లా ఆసుపత్రికి వెళ్లి తగిన వైద్య పరీక్షలు చేసుకొని చికిత్స పొందాలని కోరారు. ప్రతి కుటుంబ సభ్యులు వ్యక్తిగతంగా శ్రద్ధ వహించాలని, ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి శుబ్రం చేసుకొని,నిలువ నీటిని ఎప్పటి కప్పుడు తొలగించాలనీ, పనికిరాని పాత్రలు, టైర్లు, పగిలిపోయిన బకెట్లను, తొట్లను, ప్లాస్టిక్ కప్పులనుతొలగించాలనీ సూచించారు.ఇంటి కిటికీలకు గుమ్మాల కు జాలి మిషను అమర్చు కోవాలనీ, దోమతెరలను వాడాలనీ ,దోమలు కుట్టకుండా చేతుల చొక్కాలు,ప్యాంటు ధరిస్తే మంచిదన్నారు.ప్రతి మంగళ వారం, శుక్రవారం డ్రై డే పాటించి నీటి నిల్వలు వున్న వాటిని శుభ్రపరచి, ఆరబెట్టి తిరిగి నీటిని నింపుకోవాలనీ తెలిపారు. గ్రామాలలోని వీధులన్నీ శు భ్రంగా ఉండేలా చూడాలని,మురుగు కాలువలు, డ్రైనేజీలలో చెత్తాచెదారం ఎప్పటి కప్పుడు తొలగించాలనీ తెలిపారు.జ్వరాలు ప్రబలి నప్పుడు స్థానిక ఆరోగ్య సిబ్బందికి వెంటనే తెలియజేసి చికిత్స పొంది వారి సలహాలు పాటించాలనిజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రజిత తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించినడెంగ్యూ ర్యాలీప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి వీర్ల పెల్లి గ్రామ బస్టాండ్ వరకు నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో పి ఓ ఎం హెచ్ ఎన్ డాక్టర్ అంజలి ఆల్ఫ్రెడ్, పిఓ మలేరియా డాక్టర్ అనిత,డాక్టర్ రామ కృష్ణ, డాక్టర్ సారియా అంజు, డిప్యూటీ డెమో రాజ్ కుమార్,హెచ్ఈఓ లింగం, ఎస్ యు ఓ మోహన్, డీడియం కార్తీక్, వైద్య సిబ్బంది ,ఆశాలు పాల్గొన్నారు.

# మస్జిదే అంజదియా నూతన కార్యవర్గం ఎన్నిక

**చురకలు ప్రతినిధి,కరీంనగర్, మే 16 :** నగరంలోని కలెక్టరేట్ ఎదుట గల మస్జిదే అంజదియా కమిటీ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మహమ్మద్ అంజద్ ఖాన్, ఉపాధ్యక్షుడు గా మహమ్మద్ అస్లం మొహియుద్దీన్, ప్రధాన కార్యదర్శి గా తాజుద్దీన్ మహమ్మద్, కోశాధికారిగా మహమ్మద్ రఫీ, జాయింట్ సెక్రటరీ గా నూరుద్దీన్ వాజిద్, కార్యవర్గ సభ్యులుగా అబ్దుల్ హమీద్, షేక్ మసూద్ అలీ, అబ్దుల్ సాలెహ్ అన్వర్, అజ్మత్ ఖాన్ ఏకగ్రీవంగా ఎన్ని.కయ్యారు. మస్జిద్ ముసల్లీలు, ముకరంపుర వాసులు అంజాద్ ఖాన్ తో పాటు కార్యవర్గ సభ్యులకు, కమిటీ బాధ్యులకు పూల మాలలు శాలువాలతో ఘనంగా సన్మా నించారు.అంజాద్ ఖాన్ మాట్లాడుతూ అందరితో కలిసికట్టుగా ఉండి మస్జిదును మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని పెండింగ్లో ఉన్న పనులన్నీ పూర్తిచేసేట్లు చొరవ తీసుకుంటానని



అందరి సహకారంతో అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు.తన నియామ కానికి సహకరించిన మాజీ అధ్యక్షుడు నసీముద్దీన్ కు, మస్జిద్ ముసల్లీలకు, ముకరంపుర వాసులందరికీ, అంజద్ ఖాన్ కృతజ్ఞతలు తెలిపారు.

## అమ్మానాన్నలేని ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సాయం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 16 :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గాం గ్రామంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ట్రస్ట్ చైర్మన్ ఆంగోత్ రవి నాయక్ బృందం అమ్మానాన్న లేని ఆడపిల్ల పెళ్లికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ ఆర్గనైజర్ సెక్రెటరీ కోలా ప్రణీత్ గౌడ్ మాట్లాడుతూ మా ట్రస్ట్ తరపున అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని దీనిలో భాగంగానే నూతన సంవత్సరం నూతనంగా మొదలుపెట్టిన నిరుపేద మహిళ ఆడపడుచుల పెళ్లికి ఆర్థిక సాయం చేయడం అనేది నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనిలో భాగంగానే ట్రస్ట్ చైర్మన్ రవి నాయక్ ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ గ్రామంలో గల వేదశ్రీ అనే అమ్మానాన్న లేని ఆడపడుచు పెళ్లి ఖర్చులకు తమ ట్రస్టు తరపున 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని ట్రస్ట్ ఆర్గనైజర్ సెక్రెటరీ కోలా ప్రణీత్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఆర్గనైజర్ సెక్రెటరీ కోలా ప్రణీత్ గౌడ్ ,శివకుమార్, మహేష్, రామ లక్ష్మణ్ ,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి-ఆర్థిక సహాయం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 16 :** ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన ముద్ర కోల శంకర్-నాగమణి దంపతుల కూతురు ముద్రకోల అంజలి ఉరి వేసుకుని చనిపోగా ఎన్ఆర్ఐ,జీడబ్ల్యూఎసి మండలా ధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ లాలాబాయ్ శంకర్ కుటుంబ దయానీయస్థితిని గుర్తించి తన వంతు ఆర్థిక సహాయంగా రూ.5000 రూపాయలు బాధిత కుటుంబానికి పంపగా స్థానిక రిపోర్టర్ పందిర్ల రవికాంత్ గౌడ్ ద్వారా అందజేశారు.ఈ సందర్భంగా లాలాభాయ్కి శంకర్ కుటుంబ సభ్యులు పూసల సంఘం నాయకులు,కృతజ్ఞతలు తెలియజేశారు.

## సిఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మే 16 :** తిమ్మాపూర్ పోలీసుల బదిలీల్లో భాగంగా ఇటీవల తిమ్మాపూర్ సర్కిల్ సీఐ స్వామి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో గడ్డం సదన్ కుమార్ తిమ్మాపూర్ సర్కిల్ సిఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్, మండల అధ్యక్షుడు బండారి రమేష్ ఆధ్వర్యంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పింగిలి కృష్ణారెడ్డి, బిల్లా సంతోష్, జంగా రామకృష్ణారెడ్డి, వెన్నం సుధాకర్ రెడ్డి , నీలం ఆది రెడ్డి,కర్ర రమేష్,వెన్నం చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# గులాం అహ్మద్‌కు కృతజ్ఞతలు తెలిపిన తబ్లీగ్ జమాత్ ప్రతినిధులు

**కరీంనగర్, మే 16 :** ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ను, కరీంనగర్ మర్కజ్ తబ్లీగ్ జమాత్ ప్రతినిధులు ఎంఐఎం పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. గత వారం జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణమునకు కరీంనగర్, గుంటూరు పల్లి మస్జిద్ నుంచి స్టూడెంట్ జమాత్ వెళ్ళింది. జమాత్ లో వెళ్లిన చిన్నారులు ఎస్సారెస్పీ కాల్వ వద్ద గల రైల్వే ట్రాక్ పై, చిన్న కంకర రాళ్లతో సరదాగా వరద కాలువలో విసిరేస్తుండగా, అంతలోనే ట్రైన్ వచ్చింది. ట్రైన్ రాకను గమనించిన చిన్నారులు ట్రాక్ పై పెట్టిన రెండు, మూడు రాళ్లను అలానే వదిలి, ట్రాక్



దిగి కిందకు పరిగెత్తారు. ట్రైన్ లోకో పైలెట్ రాళ్లను పెట్టారనే కారణంగా, ట్రాక్ కిందకు దిగిన చిన్నారులను పిలిచి, ఫోటోలు తీసి, కేసు పెట్టిన అంశం ఘటన తెలియగానే, గులాం అహ్మద్ తక్షణమే మెట్ పల్లి వెళ్లి, రైల్వే పోలీసులు, మెట్ పల్లి పోలీసులతో మాట్లాడి, తన పూచీకత్తుపై జమాత్ చిన్నారులను తీసుకొని మరుసటి రోజు కరీంనగర్ రైల్వే స్టేషన్లో గల ఆర్పిఎఫ్, జిఆర్పి పోలీసుల ఎదుట తీసుకెళ్లి, కేసు అంశంపై రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడి, బెయిల్ వచ్చేందుకు కృషి చేసినందుకు, గులాం అహ్మద్ కు తబ్లీగ్ జమాత్ ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, ఎంఐఎం పార్టీ శాసనసభా పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ కోసం, ఎంఐఎం పార్టీ దేశవ్యాప్తంగా విస్తరించాలని ఎంఐఎం ప్రతినిధులు అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, ఇలానే అందరికీ సమాజ సేవ చేసేలా, పీడితుల పక్షాన పోరాడేందుకు అల్లాహ్ మనోధైర్యం కల్పించాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తబ్లీగ్ జమాత్ ప్రతినిధులు రహీం మాము, ఆబిద్ హుస్సేన్, దావూద్, రైస్, బషీర్, తౌహీద్, అఫ్జల్, గుంటూరు పల్లి రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వంశీకృష్ణని అవమానించిన వారిపైఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలి

**-పెద్దపల్లి,ఎంపీపై రాజకీయాలు చేయడం సరికాదు**

**-బొంకూరి మధు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 16 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి పుష్కరాలలో పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ ఫోటోను ఫ్లెక్సీపై  పెట్టకుండా,,దళితకుల కులవ్యక్షతో అవమానించిన దేవాదాయ శాఖ అధికారులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, కాకా,జీ వెంకటస్వామి దయతో రాజకీయాల్లోకి వచ్చిన కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు,జి వెంకటస్వామి కుటుంబం పై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని అన్నారు కేంద్ర మంత్రిగా కొనసాగిన కాకా,జీ వెంకటస్వామి దేశ రాజకీయాలలో కీలకపాత్ర పోషించారన్నారు.కాక ,జి వెంకటస్వామి కుటుంబీకులైన పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే జి, వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే జి వినోద్ వెంకటస్వామి పై విషం కక్కే ఉద్దేశంతోటే కాంగ్రెస్ పార్టీకి చెందిన, కొంతమంది రాజకీయ నాయకులు అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణను అవమానిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చింద న్నారు, పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోనే కాక రాష్ట్రవ్యాప్తంగా దేశ వ్యాప్తంగా పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో ప్రజలు,దళిత వర్గాలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు అధికారు లు కాంగ్రెస్ పార్టీలోని కొంతమంది నేతలు చేస్తున్న కుట్రపూరిత వ్యవహా రాన్ని గమనిస్తున్నారని అన్నారు. కాళేశ్వరంలో జరుగుతున్న పుష్కరాల ఫ్లెక్సీలో ఎంపీ గడ్డం వంశీకృష్ణను ఫోటో పెట్టకుండా అవమానించడమే కాక, వంశీకృష్ణకు మద్దతుగా నినాదాలు చేస్తున్న దళిత వర్గాలను అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు, గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, దళిత సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున సీఎం క్యాంప్ ఆఫీస్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు, తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి బట్టి  విక్రమార్క జోక్యం చేసుకోవాలని సమస్య పరిష్కారానికి కృషి చేయాల న్నారు, గడ్డం వంశీకృష్ణను కులవ్యక్ష కారణంగా ఫ్లెక్సీ పై ఫోటో పెట్టకుండా అవమానించిన దేవదాయ శాఖ అధికా రులపై తక్షణమే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

# యువత మత్తుకు దూరంగా ఉండాలి

**-క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరణ లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మే 16 :** మత్తు పదార్థాలు,మాదకద్రవ్యాలను యువత దూరంగా ఉండాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు.“మత్తు వదలరా మిత్రమా” అనే శీర్షికతో యువతకు మత్తు పదార్థాల దుర్వినియోగంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో యువజన కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన ప్రత్యేక క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్‌ను శుక్రవారం ఎల్ఎండి కాలనీలోని క్యాంపు కార్యాలయంలో ఆయన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ,మత్తుపదార్థాలను వాడకంవల్ల బంగారు భవిష్యత్తును కొందరు యువకులు నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.భవిష్యత్తును తీర్చుదిద్దుకోవడం మన చేతుల్లోనే ఉంటుందని, ఇప్పటికైనా యువత మత్తు పదార్థాల జోలికి వెళ్ళకుండా సన్మార్గం ఎంచుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని,తద్వారా తల్లిదండ్రుల కోరికలను సాకారం చేసిన వారవుతారన్నారు.డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అరికట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన గుర్తు చేశారు.క్రీడల పట్ల ఆసక్తిని పెంచు కోవాలని, క్రీడలు దేహ దారుఢ్యానికి  మానసిక దృఢత్వం పెరుగుతుందన్నారు.క్రీడా స్ఫూర్తిని కలిగింపజేయడమే కాకుండా క్రమ శిక్షణ,నియమశీలత వంటి మంచి లక్షణాలను పెంపొంది స్తాయని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు.డ్రగ్స్ వినియోగంపై సమాజంలో అవగాహన పెంచడమే కాకుండా యువతను క్రీడల వైపు ఆకర్షించాలనే లక్ష్యంతో ఈ టోర్నమెంట్ నిర్వహణకు



పూనుకోవడం పై ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ నిర్వాహకులను అభినందించారు.టోర్నీ నిర్వాహకులు యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం వాసు మాట్లాడుతూ మొదటి బహుమతి గా 33,333 రూపాయలు, రెండవ బహుమతి గా 22,222 రూపాయలు నగదు అందజేస్తామన్నారు. మానకొండూర్ నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే ఈ టోర్నమెంట్ ను  ఈనెల 20న ఎల్ ఎండిలోని జిల్లా పరిషత్ స్కూల్ గ్రౌండ్ లో ప్రారంభిస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో టోర్నీ నిర్వాహకులు యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీకాంత్, మాన కొండూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు తొర్తి అరవింద్, ఎల్లపల్లి సిద్ధార్థ్, మానకొండూర్ మండల ఉపాధ్యక్షుడు ముక్కెర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను విమర్శించే నైతిక హక్కు బీజేపికి లేదు



**చురకలు విలేఖరి వీణవంక మే 16 :** తెలంగాణ రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి,మంత్రివర్గంపై అనుచిత వాక్యాలు చేసిన మల్కాజి గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ తెలంగాణ లో నేడు ఆర్థిక పరిస్థితి ఈ దుస్థితికి కారకుడైన తొలి ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ బీజేపీ నాయకులరా తస్మా జాగ్రత్త అన్నారు. రాష్ట్రంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చాలా బాగా ఉండే తెరాస అధికారంలోకి వచ్చిన తరువాత మొదటి ఆర్థిక మంత్రి గా పని చేసిన బీసీ మూసుగు లో ఉన్న రాజేందర్ రెడ్డీ గారు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్  మీ రాష్ట్రం దివాలా తీస్తుంటే  ఏ రోజు ఎదురు చెప్పని  ఈరోజు రాష్ట్ర పరిస్థితి గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంది.  ఇప్పటికైనా ఈటెల రాజేందర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి  సంక్షేమ పథకాల పట్ల  ఆకర్షితులై ప్రభుత్వానికి సూచనలు ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎండీ సాహెబ్ హుస్సేన్, గంగాడి రాజిరెడ్డి,కర్ర తిరుపతి రెడ్డీ,చదువు జైపాల్ రెడ్డీ, ఈదునూరి పైడి కుమార్, మ్యాక వీరయ్య,మసాడి చొక్కా రావు,సమ్మిరెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పోరాటంతోనే మళ్ళీ వెలుగులు

**-16 నెలల్లో రొంపి కుంట ఏమాత్రం అభివృద్ధి కాలే**

**-మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 16 :** ప్రజాస్వామ్య పోరాటంతోనే మళ్లీ వెలుగులు వస్తాయి అని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. గురువారం కమాన్ పూర్ మండలం రొంపిగుంట గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పుట్టినరోజు సందర్భంగా ప్రజాస్వామ్య పోరాటానికి శ్రీకారం చుట్టారు. ముందుగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఆలయంలో ఆయన పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి అనంతరం ప్రజాస్వామ్య పోరాట లోగోను ఆవిష్కరించారు. ప్రజాస్వామ్య పోరాటానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన అన్నారు. తనకు రొంపి కుంట గ్రామం ఏనాడు ఓట్ల ఆధిక్యత ఇవ్వలేదని అన్నారు. ఆనాడు 2009లోఎమ్మెల్యేగా 52,000 ఓట్లు వచ్చాయని పేర్కొన్నారు. రొంపిగుంటలో చాలామంది చైతన్యవంతులు ఉన్నారని ఇక్కడినుంచి చైతన్య మొదలు కావాలని అన్నారు. 40 సంవత్సరాలుగా ఒకే కుటుంబానికి ఓట్లు వేసే అవకాశం ఇస్తే ఏం చేశారని ఆరోపించారు. మన ఓటుతో ఆ కుటుంబానికి మేలు జరుగుతుంది తప్ప మనకు ఏమి జరగడం లేదన్నారు. ఓటు వేసే ముందు ఆలోచన చేయాలని ఆలోచించకుండా ఓట్లు వేసే ప్రమాదకరమని ముందే చెప్పిన ఫలితం దగ్గర అన్నారు. 2009 నుంచి 2023 వరకు జరిగే ఎన్నికల్లో రొంపిగుంట పూర్తిగా కాంగ్రెస్ కు ఆధిక్యత ఇచ్చిందని పేర్కొన్నారు. తనకు ఈనాడు 72,000 మంది ప్రజల ఆశీర్వాదం ఉందని 40000 మంది కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ కుటుంబం ఉందని పేర్కొన్నారు. రాజకీయాల్లో వారసత్వమే కొనసాగుతోందని 40 సంవత్సరాలుగా ఒకే కుటుంబం పాలిస్తోందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజలు మారాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు  నాయకులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

**-భూ భారతి సదస్సులో పాల్గొననున్న మంత్రి శ్రీనివాస్ రెడ్డి**
**-ఏర్పాట్లను పరిశీలించిన విప్ అడ్లూరి, కలెక్టర్, ఎస్పీ**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 16 :** భూభారతి సధస్సులో పాల్గొనేందుకు జగిత్యాల జిల్లా బుగ్గారంలో రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం పర్యటించనున్నారు.జగిత్యాల జిల్లాలోని బుగ్గారం మండలాన్ని భూ భారతి కార్యక్రమం పైలెట్ ప్రాజెక్ట్ కింద ప్రభుత్వం ఎంపిక చేయగా ముగింపు కార్యక్రమంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొంటారని జిల్లా అధికారులు తెలిపారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ నియోజక వర్గంలోని రుద్రంగి మండల కేంద్రంలో భూ భారతి కార్యక్రమంలో పాల్గొని ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధికారులతో జగిత్యాల రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో మంత్రి శ్రీనివాస్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. శనివారం ఉదయం 9 గంటలకు మంత్రి శ్రీనివాస్ రెడ్డి బుగ్గారం చేరుకొని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన స్థానిక ప్రభుత్వ హైస్కూల్లో జరిగే భూ భారతి అవగాహన సధస్సులో పాల్గొని రైతుల నుండి మంత్రి విజ్ఞప్తులు స్వీకరిస్తారు. రెవెన్యూ సదస్సులో మంత్రితో పాటు విప్ లక్ష్మణ్ కుమార్,జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జగిత్యాల ఆర్డీఓ. మధుసూదన్, బుగ్గారం,ధర్మపురి తహసీల్దార్లు మాజీద్, కృష్ణచైతన్య,రెవెన్యూ సిబ్బంది పాల్గొంటారు.మంత్రి పర్యటన ఏర్పాట్లను, సభా స్థలిని విప్ లక్ష్మణ్ కుమార్ పరిశీలించారు.జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ ,ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాం నర్సింహా రెడ్డి, బుగ్గారం,ధర్మపురి ఎస్సైలు శ్రీధర్ రెడ్డి,పులిచర్ల ఉదయ్ కుమార్,బుగ్గారం ట్రైని ఎస్సై సతీష్ లు మంత్రి పర్యటన సందర్భంగా బందో బస్తు ఏర్పాట్లను బుగ్గారం, ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్,సంగన బట్ల దినేష్, బుగ్గారం పంచాయతీ కార్యదర్శి అక్బర్ లు పరిశీంచారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలుముల లక్ష్మణ్, సత్యనారాయణ రావు, నర్సా గౌడ్, సిగిరి అంజిత్ కుమార్, శంకర్, జంగా శ్రీనివాస్ తదితరులున్నారు.

# విద్యాధికారిపై ఉపాధ్యాయుడి దాడి



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 16 :** ధర్మపురి మండల విద్యాధికారి పైన ఓ ఉపాధ్యాయుడు శుక్రవారం దాడి చేశాడు. మండలం లోని దోనూరు గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం పేరెంట్,టీచర్ మీటింగ్ జరిగింది. మీటింగ్ కొద్ది సేపట్లో ముగుస్తుండగా జడ్పీహెచ్ఎస్ లో పని చేస్తున్న గడిపెల్లి మహేష్ అనే ఎస్జిటి ఉపాధ్యాయుడు మండల విద్యాధికారి సీతాలక్ష్మి, ప్రాథమిక పాఠశాల ఎస్జిటి ఉపాధ్యాయుడు కాసెట్టి రమేష్ పై దాడి చేశాడు.దాడిలో విద్యాధికారి సీతాలక్ష్మి కి చేతి మణికట్టు కు గాయంతో ఫ్యాక్చర్ అయ్యింది. సీతాలక్ష్మి ని చికిత్స కోసం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. పాఠశాలల వేసవి సెలవుల కు ముందు సైతం మహేష్ ,జడ్పీహెచ్ ఎస్ పాఠశాల కు కంప్యూటర్ శిక్షణ తరగతు ల కోసం వెళ్లిన కాసెట్టి రమేష్ నానా బూతులు తిట్టి దాడికి ప్రయత్నం చేసాడు.ఆ విషయం పై జిల్లా విద్యాధి కారికి పిర్యాదు చేయగా విచారణ కొనసాగుతోంది. ఇటీవల ప్రభుత్వం దోనూరు ప్రాథమిక పాఠశాలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బోధనకు ఎంపిక చేయగా ప్రాథమిక పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ లేకపోవడంతో కంప్యూటర్ క్లాసుల కోసం జడ్పీహెచ్ఎస్ పాఠశాల కు వెళ్లడంతో చిన్న చిన్న గొడవలు ఇద్దరు ఉపాధ్యాయుల మధ్య జరిగినట్లు తెలుస్తోంది.శుక్రవారం ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఎదురుగా దాడి చేయడంతో ఒక ఉపాధ్యాయుడు విచక్షణ కోల్పోయి దాడి చేయడంపై విద్యావంతులు విమర్శించారు.దాడి పై విద్యాధికారి సీతాలక్ష్మి ఫిర్యాదుతో ఎస్ఐ ఉదయ్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రైతులకు అండగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే

**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 16 :** రైతులకు అండగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ అన్నారు. రమణారావు అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహరితతో కలిసి పచ్చిరొట్ట పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణ రావు గారు మాట్లాడుతూ..రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక రకాల విత్తనాలను అందుబాటులోకి తీసుకొచ్చిందని అన్నారు. రైతులకు దీనివల్ల ఎంతో మేలు జరుగుతుందని పెద్దపల్లి నియోజకవర్గానికి 25 వేల పెసర సీడ్ అందుబాటులో ఉందని రైతులందరూ ప్రభుత్వం అందిస్తున్న రాయితీని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన నిలిచి ఉంటుంది అన్నారు.పెద్దపల్లి జిల్లాలోని రెండు లక్షల 34 వేల ఎకరాల ఆయకట్టుకు, గతం కంటే పెద్ద ఎత్తున పచ్చి రొట్ట ఎరువు విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రోహిణి కార్తీ మొదటి వానకే పెసల్లు, జీలుగు అలుకుకుంటే, వరి నాటు వేసే నాటికి పెసరకాయలు తెంపుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. గతంలో ఎన్నడు లేని విధంగా మొట్టమొదటిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం, గ్రామాలలో నాణ్యమైన పంటలు పండించడం, భూసారంపై వ్యవసాయ శాస్త్రవేత్తలతో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నట్టు తెలిపారు. జిల్లా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో జిల్లాలోని వరి, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, పత్తి, మిర్చి, కూరగాయలు పండించే రైతులను సమీకరించి, పెద్దపల్లి జిల్లా కేంద్రంలో రైతు సదస్సు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. గింజ కటింగ్ లేకుండా వడ్లు కొనుగోలు చేస్తున్నట్టు తెలిపారు. సన్న వడ్లు రెగ్యులర్ గా పోతున్నాయని అన్నారు. . అకాల వర్షానికి కొంత పంట తడిసిందని తెలిపారు. కొందరు నాయకులు మొసలి కన్నీరు కారుస్తున్నారని, వారిని చూస్తే జాలి వేస్తుందని అన్నారు. గింజ కటింగ్ లేకుండా వడ్లు కొనడం వల్ల వారి కండ్లల్లో కారం కొట్టినట్టు అవుతుందని ఎద్దేవ చేశారు. చౌకబారు మాటలు మానుకోవాలని సూచించారు. గతం కంటే ఈ యాసంగిలో వరి పంట దిగుబడి అధికంగా వచ్చిందని, ఎకరాకు 30 నుండి 40 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని తెలిపారు. సాగునీరు, విద్యుత్ సక్రమంగా అందించడం వల్లనే అధిక దిగుబడి సాధ్యమైందని, రైతులకు ఎకరాకు 10 నుండి 15వేల రూపాయల వరకు అదనంగా లాభం వచ్చిందని తెలిపారు. వర్షానికి తడిసిన, రంగు మారిన, మొలకెత్తిన, ముక్కిన వడ్లను కొనుగోలు చేసే బాధ్యత మీ విజ్ఞన్నదే అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆది రెడ్డి, మండల అధికారి అలివేణి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప మరియు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్ట మధు అభిమాన సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 16 :** మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ జన్మదిన సందర్భంగా శుక్రవారం కమాన్ పూర్ మండలం రొంపికుంటలో పుట్ట మధుకర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అభిమాని, మంథని పట్టణ బోయిన్ పేటకు చెందిన అంకరి శివ రక్తదానం చేశారు. అభిమాన నాయకుని పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేయడం గర్వంగా ఉందని పేర్కొన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మే 16 :** నర్సరీల్లో విధులు నిర్వ ర్తిస్తున్న ఉద్యోగులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని రేగుంటలో గల నర్సరీని ఆయన పరిశీలించి సిబ్బందికి గ్రీన్ ఆప్రాన్లు అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వచ్చే వర్షాకాలంలో మొక్కలు నాటడానికి బ్యాగ్ ఫీలింగ్ చేసి నారు వేయడం జరుగుతుందన్నారు. ఎండకాలం దృష్ట్యా మొక్కలు ఎండిపోకుండా అన్ని చర్యలు తీసుకోవాలని,గ్రీన్ మ్యాట్ ఏర్పాటు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటలక్ష్మి, డిఈ వాగేశ్వర్రావు, సానిటరీ ఇన్స్ పెక్టర్ గుర్రం రత్నాకర్, జూనియర్ అసిస్టెంట్ విజయ్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, అశోక్, అనిల్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల శిక్షణను వాయిదా వేయాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 16 :** పన్నెండు ఏళ్లకు ఒక్క సారి జరిగే శ్రీ సరస్వతినది పుష్కరాల నేపథ్యంలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను వాయిదా వేయాలని టివైఎంఎస్ ఈయు రాష్ట్ర అధ్యక్షుడు వెల్పుల స్వామియాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ 12 ఏళ్లకు ఒక్క సారి జరిగే సరస్వతినది పుష్కరాల్లో పాల్గొనేందుకు వీలుగా ప్రభుత్వం ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణను వాయిదా వేయాలని కోరారు.

## మైనార్టీ గురుకులాల్లో నాణ్యమైన విద్య



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మే 16 :** మైనార్టీ గురుకులాల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ తిరుపతి అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు మసీదుల వద్ద మైనార్టీ గురుకులాల్లో ప్రవేశాల నిమిత్తం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ తిరుపతి మాట్లాడుతూ మైనార్టీ గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతులు కల్పిస్తున్నామని, ప్రభుత్వం ఉచితంగా పుస్తకాలు, బూట్లు, బ్లాంకెట్, దుస్తులు, స్పోర్ట్స్ యూనిఫాంలను అందిస్తుందన్నారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించారన్నారు. మైనార్టీ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను మైనార్టీ గురుకులాల్లో చేర్పించాలని కోరారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వంలో దళితులకు ప్రాధాన్యత ఇవ్వలేదు

**-కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు కొప్పులకు లేదు**

**-ముఖ్యమంత్రిగా కేసీఆర్ అంబేద్కర్‌ను గౌరవించలేదు**

**-రెవెన్యూ డివిజన్ ఏర్పాటులో విఫలం అయ్యారు**

**-ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 16 :** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత 10 సంవత్సరాల పాటు బిఆర్ఎస్ పాలనలో దళిత నాయకులకు ప్రాధాన్యత దక్కలేదని, కేవలం అగ్రవర్ణాల నాయకులకు ముఖ్యంగా కేసీఆర్ కుటుంబ పాలన కొనసాగిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. శుక్రవారం ధర్మపురిలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో దళిత నాయకులకు సరైన గౌరవం దక్కలేదని, దళిత నాయకుడు రాజయ్య ఉప ముఖ్య మంత్రిగా ఉంటే తొలగించారని, నేటి వరకు ఎందుకు తొలగించారో తెలుప లేదన్నారు. కలెక్టర్ దయతో 2018 గెలిచి అధికారంలోకి వచ్చిన కొప్పుల ఈశ్వర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన,కాంగ్రెస్ పార్టీ పైన చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ అగౌరవ పరిచిందని, మల్లికార్జున ఖర్గే పేరుకే అధ్యక్షులని వారికి అధికారం లేదని కాంగ్రెస్ పార్టీ పైన కొప్పుల ఈశ్వర్ అక్కసు వెళ్ళబోస్తు మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. నేరేళ్లలో ఇసుక ట్రాక్టర్లకు అడ్డుగా వెళ్లారని దళితుల పై దాడి చేస్తే దళిత మంత్రిగా వుండి కొప్పుల ఈశ్వర్ కనీసం వారిని పరామర్శించలేదని, పదేళ్ళ పాలనలో కేసీఆర్ ఏనాడైన అంబెద్కర్ విగ్రహంకు దండ వేసిన సందర్భాలు ఉన్నాయా అని ప్రశ్నించారు.తుమ్మిడిహట్టి నుండి చేవెళ్ల వరకు వెళ్ళే బారి నీటిపారుదల ప్రాజెక్టుకు అంబేద్కర్ పేరు పెడితే అట్టి పేరును తొలగించి ప్రాజెక్టు ను మేడిగడ్డకు ప్రాజెక్టును తీసుకెళ్లింది మీరూ కదా కమిషన్ల కోసం అన్నారం, సుందిల్లా వద్ద లిఫ్టులు ఏర్పాటు చేసి సిరిసిల్ల,సిద్ధిపేట,గజ్వేల్ కు నీళ్ళు తరలించింది మీరు కాదా అన్నారు. పాత్రికేయులు సమావేశంలో అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ మంత్రిగా ఉన్న మీ చెయ్యి పట్టుకొని పక్కకు నెట్టివేసిన కనీసం దాని మీద స్పందించలేదు, తాను ఆ స్థానంలో ఉండి ఉంటే వెంటనే నా పదవికి రాజీనామా చేసే వాడినని సిగ్గు లేకుండా చీము నెత్తురు లేని వారి ల ఉన్నారని తెలిపారు. అలాంటి మీకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన ,కాంగ్రెస్ పార్టీ పైన మాట్లాడ టానికి సిగ్గు ఉండాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మొత్తం మనుగడలో ఉండదని తెలిసి కూడా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీ అని,మంత్రి హోదాలో సీతక్క ,భట్టివిక్రమార్క,దామోదర రాజనర్సింహ, స్పీకర్ గా గడ్డం ప్రసాద్ ,విప్ గా నాకు గౌరవం ఇచ్చి ఈ హోదాలో ఉంచింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఒక దళిత స్పీకర్ ను గౌరవించ లేక కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని ఆరోపించారు . కొప్పుల ఈశ్వర్ ఎస్సీ అగ్రికల్చరల్ కాలేజీని స్తంభంపెల్లికి తీసుకువచ్చినట్టు ఒక జీవో కాపీని చూపిస్తే నేను దేనికి అంటే దానికి సిద్ధం అని సవాల్ చేశారు. మేడారం నుండి నీటిని దోచుకెళ్లిన,అదనపు టీఎంసీ పేరుతో వెల్గటూర్ వద్ద విలువ గల భూములను తక్కువ ధరకు లాక్కొన్న కనీసం ఈశ్వర్ మాట్లాడలేదు,మంత్రి హోదాలో ఉండి ధర్మపురిలో మురికి నీరు గోదావరి లో కలవకుండా సినారైజ్ ప్లాంట్ ఏర్పాటు చెయ్యలేదు,డిగ్రీ కళాశాల తేలేకపోయారని, రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా తన పేరును డిల్లీ వరకు పంపించడం జరిగిందని, కనీసం కొప్పుల ఈశ్వర్ పేరును పార్టీ అధ్యక్షుడిగా పరిశీలన చేస్తామని వాళ్ళ నాయకులతో ప్రకటన చేయిస్తారా అన్నారు. అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలం లోపే నైట్ కాలేజ్ తెరిపించడం,చెగ్యం ముంపు బాధితులకు 18 కోట్ల పరిహారం అందించడం, సీనరేజ్ ప్లాంట్ ఏర్పాటుకు 17 కోట్ల రూపాయలు మంజూరు చేసి ,వివిధ గ్రాంట్ల కింద నిధులు మంజూరు చేసి సీసీ రోడ్లు ఏర్పాటు చేయడం,ఎక్కడ అవసరం ఉంటే అక్కడ బోర్స్ వేయించడం వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామన్నారు. రోల్లవాగు నిర్మాణం కూడా ఆ నిర్మాణ ఏజెన్సీకి వీళ్లకు మధ్య కమిషన్ కుదరక సంవత్సర కాలం పాటు పనులు ఆపి ,మంత్రి హోదాలో ఉండి కొప్పుల ఈశ్వర్ రోళ్ల వాగుకు ఫారెస్ట్ క్లియరెన్స్ తీసుకురాలేక పోయారని ఇకనైనా కొప్పుల ఈశ్వర్ కాంగ్రెస్ పార్టీ పై, ముఖ్యమంత్రి పైన అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని తెలిపారు.

# చివరి గింజ వరకు మద్దతు ధరపై దాన్యం కొనుగోలు

**-తడిచిన ధాన్యాన్ని రైతుల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని కొనుగోలు చేయాలి**

**-రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 16 :** యాసంగి సీజన్ లో తెలంగాణ రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని ధాన్యం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజ మద్దతు ధర పై కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మన దగ్గర రికార్డ్ స్థాయిలో 57 లక్షల ఎకరాలలో వరి పంటసాగు జరిగిందని, ప్రభుత్వం దాదాపు 17 వేల కోట్ల ఖర్చు చేస్తూ 70 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు చేస్తుందని,వీటికి అదనంగా సన్న రకం ధాన్యానికి క్వింటాల్ 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నామని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ట్యాబ్ ఎంట్రీ పూర్తిచేసిన 48 గంటల్లో రైతులకు ఖాతాలో డబ్బుజమ అవుతుం దని అన్నారు.భారీ స్థాయిలో కొనుగోలు జరుగుతున్నప్పటికీ మీడియా లో సరిగ్గా కవర్ కావడం లేదని అన్నారు. పత్రికల లోవచ్చే నెగటీవ్ వార్తల స్పందించాలని ,తప్పుడు వార్తలను తిప్పికొట్టాలని సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించా లని అన్నారు.రాబోయే 15 రోజులలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారు లను ఆదేశించారు .కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు, రవాణా వాహనాల కొరత రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్ని బ్యాగ్లు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టా లని అన్నారు.రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతా ధికారులు చర్చించాలని, జిల్లా లలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదా ములకు కొనుగోలు చేసిన ధాన్యా న్ని తరలించాలని అన్నారు.అకాల వర్షా లు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్య మైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచిం చారు. రైతుల దగ్గర నుంచి మద్దతు ధర పై ధాన్యం కొనుగో లు చేయడం ప్రాధాన్యతగా అత్యవసర పరిస్థితుల్లో డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు దానం కేటాయింపు చేయడానికి అను మతులు కూడా కలెక్టర్లకు జారీ చేస్తు న్నామని తెలిపారు.జనవరి 26, 2025 తరువాత మన రాష్ట్రంలో నూతనంగా 1,57, 467 రేషన్ కార్డులను పంపిణీ చేశామని, వీటి ద్వారా 16 లక్షల 67 వేల 936 మంది ప్రజలకు అదనంగా రేషన్ అందుతుందని మంత్రి తెలిపారు. మీసేవ కేంద్రాలు, ప్రజా పాలన కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తుల విచారణ పూర్తి చేసి అర్హులకు రేషన్ కార్డులను జారీ చేయాలని మంత్రి తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని, ప్రభుత్వా నిబంధనల ప్రకారం కలెక్టర్లు ప్రణాళిక బద్దంగా యాసంగి పంట కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని సీఎస్ తెలి పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెగ్యులర్ గా కలెక్టర్లు తనిఖీ చేయాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిం చాలన్నారు.ప్రతి రోజు జరుగుతున్న కొనుగోలు ప్రక్రియ పురోగతి పై కలెక్టర్ మీడియా సమాచారం అందించాలన్నా రు. పౌర సరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా 7 లక్షల 70 వేల 477 మంది రైతుల నుంచి 49 .53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొను గోలు చేసి 8 వేల 42 కోట్లు మద్దతు ధర కింద చెల్లించామన్నారు. గతం కంటే అధికంగా ఈ యాసంగి సీజన్ లో మనం ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు.







